## తమ నాలుగేళ్ళ ప్రేమ గెలిచింది!

### -సినీ నటుడు మనోజ్



తిరుమల, మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి: తమ నాలుగేళ్ళ ప్రేమ గెలిచిందని సినీనటుడు మంచు మనోజ్ ఉత్సాహంతో చెప్పారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మంచిజరిగిందని విశ్వాసం వ్యక్తం చేశారు. మంచుమనోజ్, భూమా మౌనికరెడ్డి వివాహం అనంతరం సోమవారం ఉదయం తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## తెప్పపై మురిసిన మలయప్ప

### -భక్తుల గోవిందనామస్మరణతో మార్మోగిన పుష్కరిణి

తిరుమల, మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి: కొండలరాయుడుకి జరుగుతున్న సాలకట్ల తెప్పోత్సవాల్లో నాల్గవరోజు సోమవారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేతుడై శ్రీమలయప్పస్వామివారు తెప్పపై విహరించారు. తెప్పపై వేంచేపు చేసిన మలయప్పకు అర్చకులు కర్పూర హారతులిచ్చి ముందుకు కదిలించారు. భక్తుల గోవింద నామస్మరణలతో పవిత్ర పుష్కరిణి మర్మోగింది.



# పుత్తూరులో భారీ చోరీ



బెడ్ రూమ్‌లో బీరువా తెరిచి వున్న దృశ్యం



సిసి కెమెరాలో రికార్డ్ అయిన అనుమానిత వ్యక్తి

## 360 గ్రాముల బంగారం దొంగతనం

పుత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త : పట్టణంలో భారీ స్థాయిలో జరిగిన చోరీ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. తాళం వేసి వున్న ఇంటి తలుపులు పగులగొట్టి పెద్ద మొత్తంలో బంగారం, వెండి, నగదు చోరీ చేసిన సంఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిఐ లక్ష్మీనారాయణ తెలిపిన మేరకు వివరాలిలా వున్నాయి. మునిసిపాలిటీ పుత్తూరు విద్యుత్ శాఖలో ఎఇలుగా విధులు నిర్వహిస్తున్న భార్యభర్తలు మోనిష్‌కుమార్, నీతు సింగ్‌లు మునిసిపాలిటీ పరిధిలోని స్వర్ణ లేఅవుట్‌లో రెండంతస్తుల ఇంట్లో కింది పోర్షన్‌లో మూడు నెలలుగా అద్దెకు వుంటున్నారు. అనారోగ్యంతో వున్న బంధువులను పరామర్శించడానికి ఈ నెల నాల్గో తేదీన ఇంటికి తాళం వేసి వేలూరుకు వెళ్లారు. అయిదో తేదీ రాత్రి మూడు గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు తాళం పగులగొట్టి చోరీ చేసినట్టు సిసి కెమెరాలో రికార్డ్ అయింది. సోమవారం ఈ విషయాన్ని గమనించిన ఇంటి యజమాని బాధితులకు ఫోన్లో సమాచారం తెలిపారు. వారు అందించిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి క్లూస్ టీమ్‌తో పరిశీలించారు. బెడ్ రూమ్‌లో బీరువా లాకర్ తెరిచి 360 గ్రాముల బంగారం, రెండున్నర కేజీల వెండి, 1,45,000 రూపాయలు చోరీ జరిగినట్టు బాధితులు తెలిపారు.

### కన్నులపండువగా

## స్వామిఅమ్మవార్ల ఊంజల్‌సేవ

### రాజగోపురంపై చంద్రుని కనువిందు



ఊంజల్‌సేవలో స్వామిఅమ్మవార్లు



నవయుగరాజగోపురంపై చంద్రుని రాజసం

శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెలకో ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈనేపద్యంలో పౌర్ణమి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయంలోని అలంకార మండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయం వెలుపల ఉన్న మండపాల్లో స్వామిఅమ్మవార్లను ఎదురెదురుగా ఉయ్యాలలో ఉంచి ఊంజల్‌సేవను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు, ఎసి మల్లికార్జున్‌ప్రసాద్, ప్రత్యేక ఆహ్వానితులు, వేదపండితులు సురేష్‌గురుకుల్, కరుణాకర్ గురుకుల్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా నవయుగ రాజగోపురంపై చంద్రుడు కనువిందుచేయడం భక్తులను, శ్రీకాళహస్తి పట్టణ వాసులను ఆకట్టుకుంది. ఏర్పాట్లును టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శన్, నాగభూషణం, వెంకటముని పర్యవేక్షించారు.

### పోలింగ్ కేంద్రాలలో

## పోలింగ్ సామాగ్రిని సిద్ధం చేయండి

### కలెక్టర్ వెంకట రమణారెడ్డి

తిరుపతిరూరల్, మార్చి 6 ప్రభాతవార్త: పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సామాగ్రిని సిద్ధం చేయాలని కలెక్టర్ వెంకట రమణారెడ్డి ఎన్నికల నిర్వాహణ అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రిసైడింగ్ అధికారుల చెక్‌లిస్ట్ ఆధారంగా సూచించిన దాదాపు 30రకాల వస్తువులను తప్పనిసరిగా డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసి, డిస్ట్రిబ్యూషణ్ కేంద్రాల నుండి పంపిణి జరిగేలా చూడాలన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో పోలింగ్ కేంద్రాల వారీగా సిద్ధం చేస్తున్న పోలింగ్ మెటీరియల్ కలెక్టరేట్‌కు చేరుకున్న బ్యాలెట్ పేపర్ల షీల్డ్ బాక్స్‌లను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేసారు. కలెక్టరేట్ నుండి సిద్ధం చేసి తరలిస్తున్న పోలింగ్ మెటీరియల్ జిల్లాలోని నాలుగు డివిజన్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలకు చెక్ లిస్ట్ మేరకు అందేలా చూడాలన్నారు. ఇప్పటికే పోలింగ్ మెటీరియల్ టీచర్ ఉపాధ్యాయ నియోజకవర్గ పోలింగ్ కేంద్రాలకు పింక్ కలర్, పట్టభద్రుల నియోజకవర్గ పోలింగ్ కేంద్రాలకు తెలుపు రంగు బ్యాగులలో సిద్ధం చేసిన పోలింగ్ మెటీరియల్ జిల్లా కలెక్టర్ చెక్‌లిస్ట్ ఆధారంగా ప్రతి వస్తువును చెక్ చేసి పలు సూచనలు చేసారు. బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పేపర్స్, పోలింగ్ కేంద్రాలవారీగా మార్క్‌డ్ ఓటర్ల జాబితా, మెటల్, పేపర్, రబ్బర్ స్టాంపులు,14.14ఎ, 15.16 ఫారమ్స్, పిఓ డైరీ వంటివి సరిచూడాలన్నారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాటు సి.ఇ.ఓ, ఆర్.ఓ., డి.ఇ.ఓ వీక్షించే విధంగా ఉండాలని, అందుకు సంబంధించిన టెక్నిషియన్స్ అందుబాటులో ఉండాలన్నారు. ఈ 12,13 పోలింగ్ కేంద్రాలలో రికార్డయిన వీడియో అందించాలన్నారు. అవసరమైన పోలింగ్ కేంద్రాల్లో వీడియో రికార్డు కూడా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో శ్రీనివాసరావు, ఆర్డీఓ కనక నరసారెడ్డి, భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు, అర్బన్ తహశీల్ధార్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మూలాలను గుర్తించండి

### ఎంత సహకారం కావాలన్నా, సిబ్బంది కావాలన్నా ఇస్తా..

### జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి



తిరుపతి క్రైం, మార్చి 6, ప్రభాతవార్త ఎంత సహకారం కావాలన్నా సిబ్బంది కావాలన్నా ఇస్తా కానీ గంజా లేకుండా చేయడమే ప్రథమ కర్తవ్యం అని జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం సెబ్ అధికారులతో పోలీసు అతిథి గృహం సమావేశ మందిరంలో గంజాయి పై సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజా నివారణ కొరకు ముందుగా ప్రజల్లో సంపూర్ణంగా అవగాహన కల్పించాలని కేసులు పెట్టినంత మాత్రాన సరిపోదని గంజాయి మూలాలను కనక్కొని వాటిని పూర్తిగా నివారించినప్పుడే కేసుకు ప్రాముఖ్యత ఉంటుందని పాత నేరస్థులుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సత్ప్రవర్తన లేకుండా మరలా మరలా కేసుల్లో ప్రమేయం ఉంటే వారిపై సస్పెక్ట్ సీట్లను ఓపెన్ చేయడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్‌ను కూడా ఉపయోగించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణాపై దృష్టి పెట్టి స్మగ్లింగ్ అనే మాటకు అవకాశం లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజా ఉత్పత్తి మూలాలను కనుక్కొని విస్తృతంగా దాడులు నిర్వహించి గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. సమాచార వ్యవస్థను మెరుగుపరచుకుని దానికనుగుణంగా కార్యాచరణలతో ముందుకు వెళ్లాలని ముఖ్యంగా కాలేజీలు విశ్వవిద్యాలయాల యందు జులాయిగా తిరిగి వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఒక వేళ ఏదైనా సమాచారం ఉంటే వారిలో సత్ప్రవర్తన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమాచార వ్యవస్థను ద్రోహం చేసుకుని పనితనాన్ని మెరుగుపరచుకుని కొత్త కొత్త ఆలోచన విధానంతో సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్లి గంజా అక్రమ రవాణాను మట్టు పెట్టాలన్నారు. గంజాయిని మన జిల్లా నుండి పారద్రోలడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని గంజా రహిత జిల్లాగా తిరుపతి జిల్లాను తీసుకువస్తారని ఆశిస్తున్నానని అందుకు అనుగుణంగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనుబరిచిన వారికి జిల్లా ఎస్పి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేసారు.

## శివాలయంలో నాగేంద్రుడు

### శివలింగంకు చుట్టుకొని దర్శనమిచ్చిన నాగుపాము



197 రామాపురం అత్తిగారిగుట్ట శివాలయంలో శివలింగంను చుట్టుకొని వున్న నాగుపాము

గుడిపాల, మార్చి 6 ప్రభాతవార్త: మండలంలోని 197 రామాపురం గ్రామం సమీపంలోని అత్తిగారిగుట్ట శివాలయంలో ఓ నాగుపాము శివలింగంకు చుట్టుకొని భక్తులకు దర్శన మిచ్చింది. ఈ దృశ్యంను చూడడానికి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. కాశీలింగేశ్వర ఈశ్వరాల యంలోకి ఆదివారం సాయంత్రం ఓ నాగుపాము వచ్చింది. గుడిలోపల మొత్తం చుట్టి వచ్చిన ఆ పాము ఆపై శివలింగం చేరుకొని చుట్టుకొంది. ఈ సమయంలో శివుడిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు శివ లింగంను నాగుపాము చుట్టుకొని వుండటం చూసి పాముకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి కిరణ్ పాముకు హారతులు ఇచ్చి పాలు పెట్టడంతో పాము అక్కడి నుండి వెళ్ళి పోయింది. ఆపై సోమవారం పౌర్ణమి కావడంతో ఈ దేవాలయానికి అత్యధిక భక్తులు వచ్చి శివుడిని దర్శించుకొన్నారు.

## మంచినీటి బిల్లులకై అధికార పార్టీ నేతల ధర్నా

- శాంతిపురం మండల సచివాలయానికి తాళాలు..





నేటి నుంచి ఎస్వీయూలో న్యాక్ కమిటీ పర్యటన
4లో

### జగన్‌పై అపారనమ్మకంతోనే

## 13లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

### చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప



కుప్పం, మార్చి 6 ప్రభాతవార్త సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న అపారమైన నమ్మకంతోనే దేశ,విదేశాల నుంచి వచ్చిన పారి శ్రామికవేత్తలు రాష్ట్రంలో 13లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చిత్తూరు ఎం.పి. నల్లకొండగారి రెడ్డెప్ప పేర్కొన్నారు. సోమవారం కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి మాటపై నిలబడే వ్యక్తి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందనా న్నరు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సానుకూల వాతావరణం ఉందన్నారు. 974కి.మీ.ల మేర సముద్ర తీరం ఉండడం రాష్ట్రానికి కలసివస్తోందన్నారు. వైజాగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా సుమారు 6లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రభుత్వం పరిశ్రమలకు రాయితీలు సైతం అందిస్తుందన్నారు. కుప్పంలో సైతం ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ఇప్పటికే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో చర్చించామన్నారు. అలాగే ఎయిర్‌పోర్టు నిర్మాణం చేపట్టాలని సైతం సిఎంను కోరుతున్నట్లు పేర్కొన్నారు. కుప్పంలో టెక్స్‌టైల్స్ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ వైజాగ్‌లో గ్లోబల్ సమ్మిట్ అద్భుతంగా జరిగిందన్నారు. ఇరవైసెక్టార్ల అధిపతులు, కేంద్ర మంత్రులు సైతం రావడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ, టెక్నాలజీ, చిన్న,మధ్య తరగతి తరహా పరిశ్రమల ఏర్పాటుపై శ్రద్ధ వహిస్తోందన్నారు. రాష్ట్రంలో ఎయిర్‌పోర్టులు, జాతీయ రహదారులు ఉండడం పరిశ్రమల ఏర్పాటుకు కలసివచ్చే అంశమన్నారు. పరిశ్రమల ఏర్పాటులో కుప్పంకు ప్రాధాన్యత ఇచ్చి యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి, మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్, టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ భాగ్యరాజ్, ఎంపిపి అశ్విని మురుగేష్, ఎపిఐడిసి డైరెక్టర్ నందకుమార్, వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ పెద్దన్న, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రతలు

6/3/2023



- తిరుపతి 34 డిగ్రీలు
- చిత్తూరు 34 డిగ్రీలు
- మదనపల్లి 29 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 34 డిగ్రీలు
- వెంకటగిరి 34 డిగ్రీలు
- గూడూరు 34 డిగ్రీలు

## బంగారం ధరలు

6/3/2023



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5,250

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,727

## కోడిగ్రుడ్ల ధరలు

6/3/2023



కోడిగ్రుడ్డు :రూ.6.00

1 డజను: రూ.72.00

## ఉద్యోగ మోసం

కుప్పం, మార్చి 6 ప్రభాతవార్త రాజా.. ఆశ వర్కర్ ఉద్యోగం మూడు లక్షలు.. నువ్వు ఇచ్చింది 1.50లక్షలు.. ఇప్పుడు ఉద్యోగం వచ్చింది.. డబ్బు వాపస్ ఇవ్వను.. అది కాదు అన్నా.. నేను అడిగింది అంగన్‌వాడీ ఉద్యోగం.. భరత్ సార్ కాళ్లు పట్టుకుని ఆశ వర్కర్ ఉద్యోగం తెచ్చుకున్నాం.. నా డబ్బులు ఇచ్చేయన్నా.. అదెలా అవుతుంది.. ఛైర్మన్ నేను.. నా కిందనే ఆశ వర్కర్లు పనిచేస్తారు.. అడిగి తెలుసుకో.. నీకు డబ్బు కావాల ంటే ఉద్యోగానికి రిజైన్ చేయి.. డబ్బు వాపస్ ఇవ్వను.. నువ్వు ఎవరికైనా చెప్పుకో!! ఇదీ కుప్పం నియో జకవర్గంలో ఓ అధికార పార్టీ ప్రజాప్రతినిధి భర్తకు మరో యువకుడికి మధ్య జరిగిన సంభాషణ.. ఈ ఆడియో రికార్డు సోమవారం సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేసింది. ప్రస్తుతం దీనిపై చర్చ జరుగు తోంది. ఈ వ్యవహారం ఓ యువకుడికి, ఓ ప్రజాప్రతినిధి భర్తకు మధ్య జరిగింది. సదరు యువకుడు తాను అంగన్‌వాడీ ఉద్యోగం కావాలని కోరితే ఆశ వర్కర్ ఉద్యోగం ఇచ్చారని అది కూడా ఎమ్మెల్సీ భరత్ సారు కాళ్లు పట్టుకుని ఉద్యోగం తెచ్చుకున్నామని తాను ఉద్యోగం కోసం ఇచ్చిన 1.50లక్షల నగదును తనకు తిరిగి ఇచ్చేయాలని ఆ యువకుడు ప్రజాప్రతినిధి భర్తను కోరాడు. అయితే ఉద్యోగం వచ్చింది కదా.. దానికి రిజైన్ చేయి.. నీ డబ్బు నీకు ఇచ్చేస్తా.. లేకుంటే లేదు. ఆశ వర్కర్ ఉద్యోగంకు 3లక్షలు .. నేను ఒకరికి కాదు ఆరేడుమందికి ఇలా చేశాను.. నీకు ఉద్యోగం వద్దంటే రిజైన్ చేయి అని ప్రజా ప్రతినిధి భర్త పేర్కొన్నాడు. ఇది చాలా అన్యాయం అన్నా.. దీనిపై నేను మంత్రి పెద్దిరెడ్డిని కలుస్తా అని యువకుడు పేర్కొనగా పో.. నువ్వు భరత్‌సార్‌ను.. పెద్దిరెడ్డి అన్నను ఎవరికైనా కలువు అంటూ పేర్కొ నడం హల్‌చల్ సృష్టించింది. ఈ తతంగంపై అధికార పార్టీ పెద్దలు ఎలా

# 2 నెలలుగా స్టాఫ్‌నర్సు పోస్టు ఖాళీ

## ఆరోగ్య కార్యకర్తలతో పిహెచ్‌సిలో విధులు

## అటకెక్కుతున్న క్షేత్ర స్థాయి కార్యక్రమాలు

యాదమరి, మార్చి 6 ప్రభాతవార్త: యాదమరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది కొరత ఇటు రోగులతో పాటు అటు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి శాపంగా మారింది. పిహెచ్‌సిలో రెండు నెలల క్రితం ఖాళీ అయిన స్టాఫ్ నర్సు పోస్టును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇప్పటి వరకు భర్తీ చేపట్టకపోవడంతో క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తించాల్సిన మహిళా ఆరోగ్య కార్యకర్తలు పిహెచ్‌సిలో విధులు నిర్వహించడానికి దిక్కు అయ్యారు. పిహెచ్‌సిలో విధులు నిర్వర్తిస్తుండటంతో క్షేత్ర స్థాయిలో అమలు చేయాల్సిన కార్యక్రమాలు ప్రస్తుతం అటకెక్కాయి. పిహెచ్‌సిలో స్టాఫ్ నర్సు పోస్టు ఖాళీ అయ్యిందని ఆ స్థానంలో ఎవరినో ఒకరిని నియమించాలని పిహెచ్‌సి డాక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పలుమార్లు విన్నవించుకొన్నప్పటికీ ఫలితం లేకపోయింది. పిహెచ్‌సి డాక్టర్ విధుల సర్దుబాటులో భాగంగా ప్రతి రోజు క్షేత్ర స్థాయికి వెళ్ళి విధులు నిర్వర్తించాల్సిన మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలకు పిహెచ్‌సి ఓపి విధులు కేటాయిస్తుండటంతో వారి పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. పిహెచ్‌సిలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపి డ్యూటీ నిర్వర్తించాల్సి వుండటం, ఆపై క్షేత్ర స్థాయికి వెళ్ళి తమ రెగ్యులర్ పనులు చేసుకోవాల్సి వస్తుండటంతో మహిళా ఆరోగ్య కార్యకర్తలు తీవ్ర పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.

క్షేత్ర స్థాయి సిబ్బందికి వేధింపులు:

**జిల్లా ఎపి పబ్లిక్‌హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ**

తాను విధులు నిర్వహిస్తున్న యాదమరి పిహెచ్‌సిలోనే క్షేత్ర స్థాయి విధులు నిర్వర్తించాల్సిన మహిళా ఆరోగ్య కార్యకర్తలకు పిహెచ్‌సిలో ఓపి డ్యూటీలు వేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వేధింపులకు పాల్పడుతుందని జిల్లా ఎపి పబ్లిక్‌హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ధ్వజమెత్తారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి పిహెచ్‌సిలో డ్యూటీలు వేయరాదని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుండి స్పష్టమైన ఆదేశాలు వున్నప్పటికీ జిల్లాలో ఇందుకు విరుద్దంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. క్షేత్ర స్థాయి విధులు నిర్వర్తించే మహిళా ఆరోగ్య సిబ్బంది ఉదయం 10 గంటలకు సచివాలయంకు వెళ్ళి బయోమెట్రిక్ హాజరు వేయాల్సి వుంటుందని, అలాగే ఎంఎల్‌హెచ్‌పిలు ఉదయం 9 గంటలకే హెల్త్ అండ్ వెల్త్ సెంటర్లలో ఓపి విధులు నిర్వర్తించాల్సి వుంటుందన్నారు. అలాగే క్షేత్ర స్థాయి సిబ్బంది ఒకొక్క రోజు ఒకొక్క గ్రామంకు వెళ్ళి దీర్ఘకాలిక రోగులకు చికిత్స చేయించి ఆ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాల్సి వుంటుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో డిఎంహెచ్‌ఓ ఆదేశాల మేరకు తాను క్షేత్ర స్థాయి సిబ్బందిని పిహెచ్‌సి ఓపి విధులకు నియమించినట్లు పిహెచ్‌సి వైద్యాధికారి పేర్కొనడం సరికాదన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడంతో పాటు డిఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తామని పేర్కొన్నారు.

# మండల మీట్ టీ బిస్కెట్‌తో సరి..

గంగాధర నెల్లూరు మార్చి 6 ప్రభాత వార్త: సమస్యల పరిష్కార దిశగా కొనసాగాల్సిన గంగాధర నెల్లూరు మండల సర్వ సభ్య సమావేశం టీ బిస్కెట్‌తో సరిపెట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే సోమవారం మండల ఎంపిపి అనిత ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఉదయం 10 గంటలకు ప్రారంభంకావలసిన కావాల్సన సమావేశం 11 గంటలకు ప్రారంభమైంది ప్రజా ప్రతినిధులు పంచా యతీ మండల స్థాయి అధికారులు మండలంలోని పలు అభివృద్ధి పనులు మండల సమస్యలను సభ దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించాల్సిన ఈ సభ ప్రారంభమైన కొద్ది సేపటికి టీ బిస్కెట్లను పంచి ఎన్నికల కోడ్ ఉన్నందున సభను విరమిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీదేవి తెలిపారు. సమస్యల పరిష్కారానికి నోచుకోని మండల సర్వ సభ్య



సమావేశాన్ని ఎందుకు నిర్వహించారో తెలియక నాయకులు,ప్రజలు తెల్లబోయారు. ఈ సమావేశంలో సర్పంచ్,సభ్యులు ఎంపిటిసి సభ్యులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు

కుప్పంరూరల్, మార్చి 6 ప్రభాతవార్త



కుప్పం మండల కార్యాలయంలో సోమవారం ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా నోడల్ అధికారులు వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వరరావు, అంగన్‌వాడీ పి.డి. నాగశైలజలు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఏ అభ్యర్థికి ఓటు వేయాలనుకుంటే వారికి ప్రాధాన్యత ఓటును వేయాలని అదే సంఖ్యను మరో అభ్యర్థికి వేస్తే ఓటు చెల్లదని పేర్కొన్నారు. కాగా పాఠశాల హెచ్‌ఎంలు పట్టభద్రులకు ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంఇఓ మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీస్ స్పందనకు 18 సమస్యలు

చిత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త:



ప్రజా సమస్యలను పరిష్కరించడానికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో పాత జిల్లా ఎపోలీ సు కార్యాలయంలో ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అడ్మిన్ ఎఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంకు సమస్య లపై 18 అర్జీలు అందాయి. ఈ అర్జీలను పరిశీలించిన అడ్మిన్ ఎఎస్పీ జగదీష్ సమ్య లను సత్వరం పరిశీలించి పరిష్కరిం చడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## 275రోజులకు చేరిన అన్న క్యాంటీన్ అన్నదానం

కుప్పంరూరల్, మార్చి 6 ప్రభాతవార్త



కుప్పం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ అన్నదాన కార్యక్రమం 275 రోజులు పూర్తి చేసుకుంది. సోమవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపిటిసి ఇఎం సుధాకర్ అధ్వర్యంలో సు మారు 500మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జయరాం నాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామిని దర్శించుకున్న చైర్మన్

శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త



శ్రీవిద్యాప్రకాశనంద డిగ్రీ కళాశాలలో ఆంగ్ల ఉపన్యాసకులుగా, ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ అనంతరం ఆధ్యాత్మిక భావాలతో మంగలంపాడు గ్రామంలో వెలసిన వేణుగోపాలస్వామి ఆలయ నిర్వహణాబాధ్యతలు చేపట్టి ఆధ్యాత్మిక చింతనలో ఉన్న గురువు సెల్వం మాస్టారు ఆశీర్వచనాలకోసం శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు, పోలస్వామి స్వర్ణమూర్తి, నాయకులు కంటా ఉదయ్‌కుమార్, గరికపాటిరమేష్‌బాబు, తేజ, సునీల్ తదతితరులు వేణుగోపాలస్వామిని దర్శించుకున్నారు. అనంతరం వీరికి ఆలయ తీర్ధప్రసాదాలు అందించి సత్కరించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## జాతీయ మైనార్టీ కమీషన్ సలహాదారుల సభ్యులుగా ఆయూబ్‌ఖాన్

చిత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త:



జాతీయ మైనార్టీ కమీషన్ సలహాదారుల సభ్యులుగా ఎం.అర్షద్ ఆయూబ్‌ఖాన్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి షాదీక్ సయిద్ ఉత్తర్వులు జారీ చేశారు. అర్షద్ ఆయూబ్‌ఖాన్ గతంలో డిప్యుటీ సిఎం, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రికి పిఆర్‌ఓగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అర్షద్ ఆయూబ్‌ఖాన్ మాట్లాడుతూ తనను జాతీయ మైనార్టీ కమీషన్ సలహాదారుల సభ్యుడిగా నియమితులు చేసిన ప్రధాని నరేంద్రమోడి, కేంద్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరానీ, జాతీయ మైనార్టీ కమీషన్ ఛైర్మన్ ఈక్వల్‌పురా లాల్ పురా, జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలు సయ్యద్ షహజాదిలకు కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల అభ్యుదయం కోసం తాను నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు.

## వైకాపా సీనియర్ నేత శేఖర్ మృతి పార్టీకి తీరని లోటు



గుడిపాల, మార్చి 6 ప్రభాతవార్త: మండలంలోని చిన్నమరకాలకుప్పం గ్రామంకు చెందిన వైకాపా సీనియర్ నాయకుడు శేఖర్ మృతి పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. వైకాపా సీనియర్ నాయకులు శేఖర్ సోమవారం మృతి చెందడంతో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మృతి చెందిన శేఖర్ కుటుంబసభ్యులను పరామర్శించి వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. శేఖర్ మృతదేహానికి నివాళులు అర్పించిన వారిలో వైకాపా నాయకులు శింబు తదితరులు వున్నారు.

## అధ్వాన్నంగా పాఠశాల విద్య

పాలసముద్రం, మార్చి 6 ప్రభాతవార్త:



మండల పరిధిలో పాఠశాల విద్య అధ్వాన్నంగా తయారైందని సభ్యులు ధ్వజమెత్తారు. సిఎం కండ్రిగ ప్రభుత్వ పాఠశాలలో 32 మంది విద్యార్థులు వుంటే వారికి ఒక్కరే ఉపాధ్యాయులు వున్నారని, ఆ ఉపాధ్యాయుడు సెలవు పెడితే పాఠశాల మూసివేయాల్సిన పరిస్థితి నెలకొందని సభ్యులు ఆరోపించారు. ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఎంపిపి శ్యామల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ అలాగే పశువైద్య అధికారులు, సిబ్బంది సైతం సకాలంలో విధులకు హాజరు కాకపోవడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పశువైద్యశాలలో వెటర్నటీ వైద్యులు సకాలంలో విధులకు హాజరై పశువులకు సరైన వైద్యసేవలు అందించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మండల పరిధిలోని గ్రామాల్లో ఎక్కువగా కుక్కలు సంచరిస్తున్నాయని వీటిని పంచాయతీ అధికారులు పట్టి దూర ప్రాంతాలకు తరలించాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎంపిపి శ్యామల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ విద్యావతి, జడ్పీటిసీ అన్బుగలన్, పెనుమూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కమలాకర్‌రెడ్డి, వైస్‌ఎంపిపి శేఖర్‌మందడి, డిప్యుటీ తహసిల్దారు మధుబాబు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుభాషిణి, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

# 'దేశం' హయాంలోనే రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్ క్లియరెన్స్‌లు

పాలసముద్రం, మార్చి 6 ప్రభాతవార్త: పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీ పరిధిలో ఫారెస్ట్ భూముల్లో రోడ్డు నిర్మాణం కోసం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే క్లియరెన్స్‌లు వచ్చాయని, అయితే ప్రస్తుతం వైకాపా ప్రత్యేకించి సాధించి తీసుకువచ్చి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు డిప్యుటీ సిఎం నారాయణస్వామి పేర్కొనడం హాస్యాస్పదంగా వుందని జిడినెల్లూరు నియోజకవర్గ 'దేశం' సమన్వయకర్త బీమినేని చిట్టిబాబు పేర్కొన్నారు. భీమేనేని చిట్టిబాబు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 1989లో మండల వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి వనదుర్గాపురం ఫారెస్ట్ మీదుగా రోడ్డు నిర్మాణం జరిగితే ప్రజలకు



దూరం తగ్గుతుందని భావించి అప్పుడే ప్రతిపాదనలు చేశామన్నారు. 1995 సంవత్సరంలో హంసాపురం నుండి టివిఎన్‌ఆర్ పురం వరకు శ్రమదానంతో తెలుగుదేశం ప్రభుత్వం రోడ్డు నిర్మించిందన్నారు. ఫారెస్ట్‌లో తారురోడ్ల నిర్మాణంపై నిషేధం వుండటంతో అప్పట్లో అక్కడ తారు రోడ్డు వేయలేదన్నారు. 2009 సంవత్సరంలో అటవీ భూముల్లో తారు రోడ్ల నిర్మాణం కోసం జిఓ జారీ కావడంతో తాను 2016 నుండి 2019 వరకు ఈ విషయంపై శ్రమించి సిద్ధం చేయడం జరిగిందన్నారు. అయితే 2019 ఎన్నికల్లో తెలుగుదేశం ఓటమి పాలై కొత్తగా అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం మొత్తం తామే చేసినట్లు ప్రజలను భ్రమింపచేయడం హాస్యాస్పదంగా వుందని అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని మండల 'దేశం' అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## తీరప్రాంతాల్లోని పాఠశాలలు తనిఖీ

దొరవారిసత్రం, మార్చి 6 ప్రభాతవార్త



దొరవారిసత్రం మండల పరిధిలోని పులికాట్ తీరప్రాంతాలైన వేలుకాడు, మీజూరు, కారికాడు గ్రామాల్లో పాఠశాలలను సోమవారం ఎంఇఓ దారా మస్తానయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని పలు రికార్డులను, విద్యార్థులు విద్యాశైలి విధానాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, అలా అందించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. వీరితో పాటు ప్రధానోపాధ్యాయులు మోహనకృష్ణ, లక్ష్మి, విజయనంద్ ఉన్నారు.

## తడ సహకార సంఘంలో రైతులకు ఇకపై బంగారు రుణాలు

తడ, మార్చి 6 ప్రభాతవార్త



తడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం నుంచి రైతులకు బంగారు ఆభరణాలపై రుణ సౌకర్యం ప్రారంభించారు. అతి తక్కువ వడ్డీ మరియు అతి తక్కువ సమయంలో ఆభరణాల హామీపై రుణాలు మంజూరు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. గ్రాము బంగారానికి రూ.3750 రుణం కింద ఇస్తున్నామని, గరిష్ట రుణం రూ.10 లక్షల దాకా ఉంటుందన్నారు. ఈ రుణం తీసుకున్న బంగారు ఆభరణాలపై ఇన్సురెన్స్ భద్రత కూడా కల్పిస్తున్నట్లు ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.రామయ్య, ఛైర్మన్ జి.సురేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో వీరిద్దరితో పాటు సూళ్లూరుపేట సిఇఓ శంకర్‌బాబు, మేనేజర్ హరి, సుధాకర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. మొదటి ఐదుగురు రైతులు ఇక్కడ బంగారు నగలతో రుణ సౌకర్యం అవకాశాన్ని పొందారు. వీరిలో గణేష్, అరుణజ్యోతి, సునీత, రమణయ్య, రామలింగారెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమం అనంతరం తడ పిఎసిఎస్ ఆవరణలో అధికారులు, రైతులు కలిసి మొక్కలు నాటారు. సహకార సంఘం డైరెక్టర్ ఆంబాకం మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విలేఖరులపై చర్యలు తీసుకోండి

దొరవారిసత్రం, మార్చి 6 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండల పరిధిలో నకిలీ విలేఖరులు గ్రామస్థులను, వివిధ నాయకులను బెదిరిస్తూ విలేఖరుల పరువు తీస్తున్నారని, వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని దొరవారిసత్రం అక్రిడేటెడ్ విలేఖరులు పోలీసుస్టేషన్‌లో, తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా దొరవారిసత్రం ప్రింట్ మీడియా వారు మాట్లాడుతూ పిడిఎఫ్, యూట్యూబ్, తదితర ఎలాంటి అనుమతి లేని వారు గ్రామాల్లో సంచరించి మేము విలేఖరులమంటూ బెదిరించి, వాస్తవమైన విలేఖరుల విధులకు ఆటంకం కలిగిస్తున్నారని, వెంటనే నకిలీ విలేఖరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు.

# మున్సిపాలిటీలో అక్రమాలకు పాల్పడిన వారిని జైలుకు పంపుతా

- జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి, మార్చి 6 ప్రభాతవార్త

వెంకటగిరి మున్సిపాలిటీలో అక్రమాలకు పాల్పడినవారిని జైలుకు పంపుతారని వైసిపి నియోజకవర్గ సన్వయ కర్త,జిల్లా పార్టీ అధ్యక్షులు నేదురుమలి రామ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఎస్ఆర్ కళ్యాణ మండపంలో పట్టణ వైసిపి కార్యకర్తలు,నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ ఆనం పిఎ కుమారుడు కాంట్రాక్టు పనులు చేసి అక్రమాలకు పాల్పడినట్లు తెలిపారు. కొన్ని రుజువులతో కూడ నిరూపణ అయినట్లు తెలిపారు. ఆనం పాలన మొత్తం అవినీతిమయంగా మారినట్లు ఆరోపించారు. ఆయన పార్టిలో ఉంటూ పార్టీకే వెన్నుపోటు పొడిచినట్లు ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ 175 నియోజవర్గాలో వైసిపి



విజయం సాధిస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాల సాగిస్తున్నట్లు తెలిపారు. సిఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు కావడంలేదన్నారు. వైసిపి గెలుపు కోసం అందరు కలిసి కట్టుగా కృషిచేయాలన్నారు. ఎంఎల్‌సి మేరుగ మురళీధర్ మాట్లాడుతూ రామ్‌కుమా ర్‌రెడ్డి నియోజవర్గాన్ని అభివృద్ది చేస్తారని తెలిపారు. సిఎం జగన్‌మోహన్ రెడ్డి మంచి వ్యక్తిని ఇన్‌చారి గా నియమించినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, చైర్‌పర్సన్ నక్కా భాను ప్రియ,పద్మసాలే కార్పోరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు,పట ణ కన్వినర్ జి.డిల్లిబాబు,నాయకులు హరికృష్ణ, కోటేశ్వరకావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ కిషోర్‌కు ఉత్తమ పురస్కారం

కోట, మార్చి 6 ప్రభాతవార్త



కోటలోని ప్రగతి విద్యాసంస్థల అధినేత పసుపులేటి కిషోర్ ఉత్తమ పురస్కారం అందుకున్నారు. గ్రామీణ విద్యావారధి పురస్కారాన్ని వి.రామన్ అకాడమి సేవా సాంస్కృతిక సంస్థ ప్రకటించింది. ఆ మేరకు సికింద్రాబాద్‌లో జరిగిన ఈ పురస్కార ప్రదానోత్సవంలో కిషోర్‌కు సినీనటుడు సుమన్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సినీనటుడు సుమన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో 20 సంవత్సరాలుగా విద్యారంగంలో తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న కిషోర్‌ను ఆయన అభినందించారు.

## పరిగ్రాహ్ 2కె 23 గోడపత్రిక ఆవిష్కరణ

కోట, మారి 6 ప్రభాతవార్త



కోట మండలం విద్యానగర్ లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో మార్చి 17న జాతీయస్థాయి శాస్త్ర సాంకేతిక సదస్సు పరిగ్రాహ్ 2కె23ను నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆ మేరకు సోమవారం ఎన్‌బికెఆర్ కళాశాలలో ఈ సదస్సుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ సివిల్ ఇంజినీరింగ్ చదువుకుంటున్న విద్యార్థులకు పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్ ఉంటాయని పేర్కొన్నారు. అంతేకాకుండా పర్యావరణాన్ని సంరక్షించే విధంగా ఉపయోగపడే ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి ఉత్పన్నమయ్యే ప్లాస్టిక్ రోడ్స్ అనే అంశంపై వర్క్‌షాప్‌ను కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు దేశంలోని పలు రాష్ట్రాల ఇంజనీరింగ్ కళాశాలల సీనియర్ విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్, కన్వీనర్ తేజారెడ్డి, డాక్టర్ పివి సుబ్బారెడ్డి, డాక్టర్ రాంబాబు, వి.శ్రీలత, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేరిగ మురళికి అభినందనలు



కోట, మారి 6 ప్రభాతవార్త

నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు మేరిగ మురళీధర్‌ను వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొడవలూరు ధనంజయరెడ్డి అభినందించారు. సోమవారం వెంకటగిరిలోని సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో మేరిగ మురళిధర్‌ను వైసీపీ నాయకులు అభినందించారు. ఆ కార్యక్రమంలో చిట్టేడు మాజీ సొసైటీ ఛైర్మన్ పుట్టా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

ప్రిన్సిపాల్ అన్నపూర్ణ శారద

వెదురుకుప్పం, మార్చి 6 ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అప్పుడు సమానత్వం సాధించడం సాధ్యమవుతుందని వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ శారద పేర్కొన్నారు. కళాశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కులు,విద్య మరియు సమానత్వం గురించి అగాహన కల్పించడం కొరకు ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. పురుషా ఆధిక్య సమాజం కావడం వలన అనాదిగా అన్ని రంగాలల్లో వెనుకబడి ఉన్నారని చెప్పారు. ఇప్పుడిప్పుడే మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీపడి రాణిస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం మహిళలకు చట్టల పై అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలకు ఉపన్యాస, వ్యాసరచణ, మరియు బృంద చర్చ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్‌కె.రుష్మ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్‌రావు, అధ్యాపకులు వెంకటేశులు, మహిళ అధ్యాపకులు అరుణశ్రీ, ప్రసన్న లత, లావణ్య కుమారి, సరిత, సౌజన్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణ

- ఆర్డీఓ చంద్రముని

సూళ్లూరుపేట, మార్చి 6 ప్రభాతవార్త

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి పకడ్బందీగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోలీసులు, కమిషనర్లు, రూట్ ఆఫీసర్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎంఎల్‌సి



ఓట్ల ప్రాధాన్యత క్రమాన్ని తెలియజేస్తూ, ప్రాధాన్యత క్రమంలో వేయని ఓట్లను చెల్లని ఓట్లుగా పరిగణించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపుల ఏర్పాటు, మౌలిక వసతులు, ఇతర అంశాల గురించి ఆయన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు తమకు సూచించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, తగినంత సహకారం అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.రవికుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి పాల్గొన్నారు.

# గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతున్న వైసిపి నేతలు

**-ఒక్క తిరుపతిలోనే 15 వేల దొంగ ఓట్లు-సీనియర్ ఐఏఎస్‌తో పర్యవేక్షణ కమిటీ వేయాలి-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి డిమాండ్**

తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 6 ప్రభాతవార్త:

ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవడానికి అధికార వైసిపి నేతలు అడ్డదారి తొక్కుతున్నారని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం స్థానిక యశోదనగర్‌లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఏఐటియుసి జిల్లా నేత ఎన్.డి. రవి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి. బాలసుబ్రహ్మణ్యంలతో కలిసి మాట్లాడారు. వైసిపి నేతలు ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా తిలోదకాలిచ్చి, బరితెగించి తప్పులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఈ క్రమంలో తిరుపతిలో విచ్చలవిడిగా దొంగ ఓట్లను నమోదు చేయించారని మండిపడ్డారు. ఇందులో యశోదనగర్‌లో ఓ ఖాళీ స్థలంలో 10 ఓట్లు నమోదు చేశారని, ఈ విషయం పోలింగ్ బూత్ నెంబర్ 222లో బయటపడిందన్నారు. అలాగే పోలింగ్ బూత్ 223కు చెందిన రాఘవేంద్రనగర్‌లో ఇంటి నెంబర్ 7/18లో ఆ ఇంటి




యజమానికి తెలియకుండా 20 ఓట్లు నమోదు చేశారని, ఓటర్లు ఎవరో కూడా ఇక్కడి వారికి తెలియదని ఆరోపించారు. పోలింగ్ బూత్ నెంబర్ 228 కొత్తపల్లిలో 61 మంది చదువులేని ఓటర్లను, నెహ్రూ నగర్‌లోని డోర్ నెం: 4-4-562 ఇంటిలో 36 మంది ఓటర్లను, పోలింగ్ బూత్ నెం:229 అనంతవీధిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో 50, చింతలచేను పోలింగ్ బూత్ నెం:223లో 22 మంది దొంగ ఓటర్లను ఇలా నగరం మొత్తం డివిన్‌కు 300 చొప్పున 15 వేల ఓట్లు ఒక్క తిరుపతిలోనే చేర్పించినట్లు తెలుస్తోందన్నారు. ఈ దొంగ ఓట్ల వ్యవహారం తేల్చేందుకు ఐఏఎస్ అధికారి నేతృత్వంలో పరిశీలనా యంత్రాంగాన్ని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దొంగ ఓట్ల ఆమోదానికి కారకులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో పార్లమెంట్ ఉప ఎన్నికలు, టౌన్ బ్యాంక్ ఎన్నికల తరహాలో రిగ్గింగ్‌కు పాల్పడాలన్న దుర్బుద్ధితో ఉన్నారనే విషయం అర్థమవుతోందన్నారు. సాక్ష్యాలతో సహా ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినా వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు ఎన్నికల సంఘం ప్రయత్నించా లని మురళి కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నేతలు టి. సుబ్రహ్మ ణ్యం, మునిరాజ, బుజ్జి, ఎన్.డి. శ్రీనివాసులు, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి, హేమలతతోపాటు ఏఐటియుసినేతలు శివ, బాల, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గృహనిర్మాణ పనులకు సామూహిక శంకుస్థాపన

**అగరాల సర్పంచ్ అగరాల భాస్కర్ రెడ్డి**

చంద్రగిరి, మార్చి 6 ప్రభాతవార్త:



అగరాల గ్రామ పంచాయతీ ప్రజల చిరకాల స్వప్నం జగనన్న గృహనిర్మాణ పనులకు సోమవారం సామూహిక శంకుస్థాపన గావించినట్లు సర్పంచ్ అగరాల భాస్కర్ రెడ్డి తెలిపారు. ఎంఎల్ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అగరాల ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్నట్లు కొనియాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గృహనిర్మాణ పథకంలో తమ పంచాయతీ లబ్దిదారులకు తలెత్తిన ఇంటి పట్టాల సమస్యను ఎంఎల్ఏ ప్రత్యేక చొరవతో పరిష్కరించడం జరిగిందన్నారు. నేపథ్యంలో సామూహిక గృహనిర్మాణ పనులను పండుగ వాతావరణంలో ప్రారంభించినట్లు తెలిపారు. పంచాయతీ ప్రజల తరపున ఎంఎల్ఏకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి దక్షిణ మండల అధ్యక్షుడు అగాల దేవారెడ్డి, వైసిపి కార్మిక విభాగం మండల అధ్యక్షుడు సంధిపుట్టి బాలకృష్ణ, ఉప సర్పంచ్ ఎం.సుశీల, నాయకులు మురగయ్య, చిరంజీవి రెడ్డి, ఖాదర్ భాషా, నాగేశ్వర్ రావు రెడ్డి, పఠాన్ రహీం, సునీల్ రఫీ, పురుషోత్తం రెడ్డి, పఠాన్ అక్బర్, కేశవ రెడ్డి, సుజాత, ముఖేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## నిర్విఘ్నంగా కొనసాగుతున్న బలిజ భవన్ పనులు..

తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 6 ప్రభాతవార్త:



స్థానిక నరసింహతీర్థం రోడ్డులోని బలిజభవన్ పరిరక్షణ పనులు బలిజ జేఏసి అధ్యక్షుడు నీలం బాలాజి, కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్‌ల ఆధ్వర్యంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ అధికారులు, రెవిన్యూ అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతు న్నాయి. సోమవారం అక్కడ జరుగుతున్న పనులను నీలం బాలాజి, ఆర్కాట్ కృష్ణప్రసాద్‌లు పరిశీలించారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ బలిజ భవన్ అనేది తిరుపతిలోని బలిజల ఆకాంక్ష అని, దానిని త్వరితగతిన పూర్తి చేయాలని తాము ఎమ్మెల్యేని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ నాయకులు ఆళ్వార్ మురళి, నందగోపాల్, ద్వారక, సురేష్, అనంతవీధి సత్య, దొరైరాజ్, సతీష్, ఎర్రంశెట్టి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కులస్తుల సమస్యను పరిష్కరించిన ఒడిత్య శంకర్‌నాయక్

రేణిగుంట, మార్చి 6 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం ఆర్ మల్లవరం ఎస్టీ కులస్తులు, అగ్రవర్ణాలకు మధ్య జరుగుతున్న సమస్యను రాష్ట్రప్రభుత్వ ఎస్టీ కమిషన్ సభ్యులు ఒడిత్య శంకర్‌నాయక్ చాకచక్యంగా వ్యవహరించి సోమవారం పరిష్కరించారు. భూ వివాదంపై ఎస్టీ కులానికి చెందిన ధరణి, మరి కొంత మందిపై అగ్రకులాలకు చెందిన వారు దాడి చేశారంటూ గిరిజనులు ఆదివారం ఆరోపిస్తూ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన దిగారు. ఆదివారం రాత్రి అంతా పోలీస్‌స్టేషన్ వద్ద బైఠాయించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్‌నాయక్ సోమవారం మల్లవరం ఎస్టీ కాలనీ చేరుకుని పరిస్థితులను సమీక్షించారు. అక్కడ కాపురం ఉంటున్న గిరిజనుల ద్వారా సమస్యను తెలుసుకున్నారు. పరిస్థితులను గిరిజనులు రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, గ్రామ పెద్దలు హరిరెడ్డి వివరించారు. అక్కడి నుంచి అందరూ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న ఎస్టీ కాలనీ వాసులు వద్దకు చేరుకున్నారు. ఎస్టీలకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను శంకర్‌నాయక్ ఆదేశించారు. ఇరువ ర్గాలు చెప్పిన మాటలను సావధానంగా విన్నారు. సమస్యను పెద్దది చేసుకోవద్దని సర్దిచెప్పారు. సున్ని తమైన సమస్యను చాకచక్యంగా వ్యవహరించి పరిష్కరించడమే కాకుండా గిరిజనులు చేస్తున్న ఆందోళన విరమింపచేశారు. మరొకసారిఇలాంటిపరిస్థితులు పునరావృతం కాకూడదంటూ అగ్రవర్ణాల వారిని కోరారు.

## రత్నం స్కూల్‌లో ఘనంగా క్రీడా వార్షికోత్సవం

శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త



పట్టణంలోని పానగల్‌లో ఉన్న డాక్టర్ కిషోర్స్ రత్నం ఊ్కల్‌లో సోమవారం ఆరవ క్రీడా వార్షికో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్.కిరణ్‌కుమార్, మేనేజర్ కె.ఆచారిలు క్రీడా పతాకాన్ని నిర్వహిం చారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల విన్యాసాలతో అలరించారు. 100,200,400 మీట ర్ల పరుగుపందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా డైరెక్టర్స్ కృష్ణకిషోర్, వాసంతికిషోర్‌లు మాట్లాడుతూ విద్యార్థులు ఒక్క విద్యలోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలతోనే మానసికోల్లాసాన్ని అందిస్తాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కైకాల వంశస్థులు, స్థానికులతో చర్చిస్తే

**గంగమ్మ ఆలయంపై ఆసక్తికర అంశాలు -నవీన్‌కుమార్‌రెడ్డి అభిప్రాయం**

తిరుపతి, మార్చి 6ప్రభాతవార్త :

కొన్నివందల సంవత్సరాల చరిత్ర ఉన్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మకు సంబంధించిన మరిన్ని విశేషాలకు కైకాలవంశస్థులతో, స్థానికులతో పురావస్తుశాఖ అధికారులు చర్చిస్తే ఇంకా కొన్ని ఆసక్తికర అంశాలు వెలుగుచూస్తాయని రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ ,స్థానికుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. గంగమ్మ జాతర సందర్భంగా అవిలాలనుంచి సారె తీసుకువచ్చే గ్రామంలోని పెద్దలతో కూడా చర్చించాలని సూచించారు. గంగమ్మ ఆలయంలో బయటపడ్డ పురాతన స్తంభాలను ఆలయ పునర్నిర్మాణం ప్రాకారంలో ఏర్పాటుచేయాలని, బాధ్యత దేవాదాయశాఖ, స్థానిక భక్తులపై ఉందన్నారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని విజయనగరరాజుల కాలంలో పల్లవరాజులు వైష్ణవాలయానికి అనుగుణంగా నిర్మించారని ,మహామంటప స్తంభాలను వాటిపై ఉన్న చిత్రాలను పరిశీలించిన ఆర్కియాలజీ అధికారులు మరింత పరిశోధనకు శ్రీకారం చుట్టడం శుభపరిణామంగా అభివర్ణించారు.

## 9న నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

నగరి, మార్చి 6 ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆర్‌కే ఎంటర్‌ప్రైజెస్ సహకారంతో నిరుద్యోగ యువతి, యువకులకు రేణిగుంట సమీపంలోని డిక్సన్ కంపెనీలో ఎలక్ట్రానిక్ టీవీ మ్యానుఫ్యాక్చరింగ్ ఆపరేటర్ ఉద్యోగాల కొరకు ఈ నెల 9వ తేదీ గురువారం కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి సాస్, ఫెయిల్, డిప్లమా, ఐటీఐ పాస్, ఫెయిల్, ఇంటర్ పాస్, ఫెయిల్, డిగ్రీ పాస్, ఫెయిల్ అయిన 19 సంవత్సరాల నుంచి 30 లోపు వయసు కలిగిన అర్హులైన మహిళలు, పురుషులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. పాల్గొనే వారు మీ ఒరిజినల్ జిరాక్స్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్, మూడు పాస్‌ఫోటోలు తీసుకురావాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.10,500 నుంచి 14 వేల వరకు జీతం ఇవ్వబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9840332850, 9640408264 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## నిర్ణయాధికారం పురుషులతో సమానంగా స్త్రీలకు లభించాలి

నగరి, మార్చి 6 ప్రభాతవార్త:




మహిళల భాగస్వామ్యం పురుషులతో సమాన స్థాయికి రావాలంటే కుటుంబంలో నిర్ణయాధికారం పురుషులతో సమానంగా స్త్రీలకు లభించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ అన్నారు. సోమవారం మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా కళాశాల మహిళా సాధికార విభాగం బాలికా హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశంలో మహిళా అక్షరాస్యత 65 శాతం మాత్రమే ఉండడం స్త్రీలు వెనుకబడటాన్ని సూచిస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పుత్తూరు బార్ అసోసియేషన్ న్యాయవాది జానకి మాట్లాడుతూ బాలికలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా స్వాలంబన సాధించాలన్నారు. మహిళా హక్కుల రక్షణకు రాజ్యాంగంతో పాటు భారత ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని వాటి పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాల మహిళా విభాగ కన్వీనర్ డా. ఇందిరాప్రియదర్శిని మాట్లాడుతూ మహిళలు నిర్ణయాధికారం కలిగి ఉండాలని, స్వాతంత్రంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పంకజ, చిన్నపాపమ్మ, సుహాసిని, శిల్పశ్రీ, మునికుమారి, జేకేసీ మెంటర్ లాల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులు భవిష్యత్‌లో సైంటిస్టులుగా ఎదగాలి - డీసీడీవో

కేవీబీ పురం, మార్చి 6 ప్రభాతవార్త:

కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదివే విద్యార్థినులు భవిష్యత్‌లో అన్ని రంగాల్లో రాణించడమే కాకుండా సైంటిస్టులుగా ఎదగాలని డీసీడీవో పుష్ప తెలిపారు. నేషనల్ సైన్స్‌డే సందర్భంగా డీసీడీవో కేవీబీ పురం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలకు పాల్గొన్నారు. ఎస్‌వో సుకన్య, డీసీడీవో సాధారణంగా ఆహ్వానించారు. డీసీడీవో ఎస్‌వో, అధ్యాపకులు, ఉపాధ్యాయులతో కలసి సైన్స్‌డే సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన పరికరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు మేథో శక్తిని వెలికి తీయుటకు ఈ సైన్స్‌డేఎంతో ప్రయోజకరమని తెలిపారు. నోబెల్ బహుమతి అవార్డు గ్రహిత సీవీ రామన్ జ్ఞాపకర్థం నేషనల్ సైన్స్‌డే నిర్వహణ జరుగుతున్న నేపథ్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ అత్యుత్తమమని తెలిపారు. పాఠశాలలో ఈ సంవత్సరం కొత్తగా ప్రభుత్వం ఇంటర్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో 37 మంది విద్యార్థులు, 10వ తరగతి విద్యార్థులు మార్చిలో జరుగు పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆమె తెలిపారు. టెక్నాలజీ ఇంటర్నెట్ పై విద్యార్థినులు పట్టు సాధించాలన్నారు. అనంతరం ఇంటర్ విద్యార్థులతో అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం పలు సూచనలు విద్యార్థులకు, అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో శారద, పుష్ప, అమ్ములు, ప్రేమలత, ప్రియ, నాగలక్ష్మి, సుబ్బరత్న, రేఖ, మమత, ప్రమీల, శశికళ, భేగం చంద్రలేఖ, ఉపాధ్యాయులు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమర్ ఆస్పత్రిలో ప్రత్యేక ప్యాకేజీ

రేణిగుంట, మార్చి 6 ప్రభాతవార్త:

రేణిగుంట మండలం కరకంబాడి అమర ఆస్పత్రిలో ప్రపంచ మూత్రపిండ(కిడ్నీ) దినోత్సవం సందర్భంగా ప్రత్యేక హెల్త్ ప్యాకేజీలను ప్రారంభించారు. మూడు రకాల హెల్త్ ప్యాకేజీలను పొందుపరచారు. దయాబెటిక్ కిడ్నీ హెల్త్ ప్యాకేజీ ఎఫ్‌బీఎస్, సీబీసీ, ఆర్‌ఎఫ్‌టీ, సీయూఈ, యూయూఎస్‌జీ అబ్డోమెన్, ఈసీజీ, 2డీ ఏకో, బీఎంఐ, ఈజీఎఫ్‌ఆర్, అసెస్మెంట్, నెఫ్రాలజిస్ట్ కన్సల్టేషన్ ఇవి అన్ని కూడా కేవలం రూ.900లకు అందిస్తున్నారు. అంతేకాకుండా దయాలసిస్ పేషెంట్స్‌లకు కూడా ప్రత్యేకమైన పరీక్షలు ప్యాకేజీ రూపంలో 900 రూపాయలకు అందిస్తున్నారు. అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని అమర ఆస్పత్రి వైద్యులు, సీఏవో వేణుగోపాల్ తెలిపారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం

శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తుల నుంచి విశేష సంఖ్యలో విరాళాలు అందుతు న్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం పొట్టిశ్రీరాములు జిల్లా సూళ్ళూరుపేటకు చెందిన కే.రఘురామయ్య వారి కుటుంబసభ్యులు విరాళం అందించారు. వారు రూ.50వేల 16లను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందించారు. వారికి చైర్మెన్ ప్రత్యేక దర్శనం స్వామి అమ్మవార్ల శేష వస్త్రాన్ని అందించారు. వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఈకార్యక్రమాల్లో అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, ఏపిఆర్ఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామమందిరం పనులు పరిశీలన

తొట్టంబేడు, మార్చి 6 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలం కారాకొల్లు పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న సీతారామమందిరనిర్మాణ పనులను సోమవారం బొల్లినేని జగన్నాథం నాయుడు పరిశీలించారు. మాజీ సర్పంచ్ పారిశ్రామికవేత్త జగన్నాథం నాయుడు ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో కారాకొల్లు గ్రామంలో నిర్మాణంలో ఉన్న సీతారామలక్ష్మణ భరత శత్రుఘ్నుల మందిరాన్ని సోమవారం ఆయన పరిశీలిం చారు. మందిర నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని జగన్నాథం నాయుడు భరోసా ఇచ్చారు.

## 10న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

.తొట్టంబేడు, మార్చి 6 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 10వ తేదీన ఉదయం 10.30గంటలకు జరుగుతుందని ఎంపిడిఓ వి.తరుణాక్షిరెడ్డి తెలిపారు. సమావేశానికి ఎంపిపి, జడ్పీటిసి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అన్నిశాఖల అధికారులతో పాటు, పంచాయతీ కార్యదర్శులు తప్పకహాజరు కావాలని తెలిపారు.

# తిరుపతి డివిజన్

## జీవన శైలి మార్పుతోనే ఆరోగ్యం

తిరుపతి (విద్య), మార్చి 6, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం, విభాగం తరపున డాక్టర్ టి. చైతన్య రీసెర్చ్ అసోసియేట్ దామినీడులోని కమ్యూనిటీ హాల్‌లో ట్రాన్స్ జెండర్ వారికి పర్సనాలిటీ డెవలప్మెంట్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఆయుర్వేదిక్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి. మురళీకృష్ణ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దృఢమైన వ్యక్తిత్వ వికాసాన్ని ఎలా పెంపొందించుకోవాలో తెలిపారు. జీవన శైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందవచ్చని ప్రతి రోజు తగినంత పౌష్టికాహారం, నిద్ర వ్యాయామం, యోగ, సూర్య నమస్కారాలు, ప్రాణాయామ్, ధ్యానం వంటివి చేయడం వల్ల పర్సనాలిటీ అనేది చాలా అద్భుతంగా ఉంటుందన్నారు. బిపి, మధుమేహం, అజీర్తి, వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు, ఊబకాయం వంటి వివిధ రకాల వ్యాధులకు కొన్ని ఆయుర్వేద సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహ సంఘం సిబిఓ విహాన్ తరపున ప్రాజెక్టు కోఆర్డినేటర్ సుమిత్ర, మహిళా అధ్యయనకేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్, డాక్టర్ ఎం. ఇంద్రాణి, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

## 'డేవిడ్ రీస్' ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం

తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 6 ప్రభాతవార్త:



సోమవారం ఏర్పేడులోని 'డేవిడ్ రీస్' ఆసుపత్రి నందు హాస్పిటల్ అడిషనల్ డైరెక్టర్ డా॥యలమంచిలి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ఏర్పేడు ,ఆమందూరు, బాలకృష్ణాపురం, సీతారాంపేట, మేర్లపాక, నచ్చనేరి, రాజుల పాళ్యం, పరమాలపల్లి, ఆముదూరు, బిందేయపల్లి, కృష్ణంపల్లి, తదితర గ్రామాల నుండి సుమారు 300 మంది విచ్చేసి ఈ వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య సేవలు పొంది, మందులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలందిస్తూ డేవిడ్ రీస్ ఆసుపత్రి ప్రజల మన్ననలు పొంది మరింతగా విస్తరిస్తూ అన్ని జబ్బులకు వైద్యమందించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇక్కడ త్వరలో సర్జికల్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ వైద్య శిబిరంలో డా॥రజిని, డా॥ఆల్బర్ట్ మోజెస్, డా॥సందీప్, డా॥జీవన్, తదితరులు పాల్గొని వైద్య సేవలు అందించారు.

## కలంకారి కళాఖండంలో భక్త కన్నప్ప జీవిత చరిత్ర

**ఇఓకు సమర్పించిన కళాకారుడు**

శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త



కలంకారి కళాఖండాలకు నిలయం శ్రీకాళహస్తి. కలంకారి కళ శ్రీకాళహస్తి పేరు ప్రఖ్యాతులను ప్రపంచవ్యాప్తంగా చాటింది. ఇక్కడి కళాకారులు అద్భుతమైన కళా ఖండాలను అందిస్తున్నారు. కలంకారి కళను నేటి మార్కెటింగ్‌కు అనుకూలంగా మలచుకొని వ్యాపారం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఓ కళాకారుడు శ్రీకాళహస్తీశ్వరునికి తన కన్నులను సమర్పించి మోక్షం పొందిన భక్తకన్నప్ప జీవిత చరిత్రను కలం కారి వస్త్రంపై రూపొందించారు. కలంకారి కళాకారుడు రమేష్ చక్కగా ఒకమీటర్ గుడ్డపై భక్తకన్నప్ప చరిత్రను రూపొందించి ఆలయ ఇఓ వి కెసాగర్‌బాబుకు అందించారు. కళను చూసిన ఇఓ సాగర్‌బాబు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసారు. కళ గురించి కళాకారుడు రమేష్‌ను అడిగితెలుసుకున్నారు. ఆలయ ఆవరణలో కలంకారి కళాఖండాలను విక్రయించుకునే అవకాశం కల్పించాలని కళాకారుడు కోరారు. పరిశీలించి అవకాశాలను పరిశీలిస్తామని కళలను, సంప్రదాయ కళలను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇఓ వికెసాగర్‌బాబు అభిప్రాయపడ్డారు.

## దేశం సభ్యత్వం తీసుకున్న యువత

శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం తీసుకురావటానికి బొజ్జల కుటుంబం పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల పార్టీలో చేరిన మాజీ శాసనసభ్యుడు సత్రవాడ మునిరామయ్య ప్రణాళికతో ఆయన తనయుడు సత్రవాడ ప్రవీణ్ యువతను, అలాగే తమ సామాజిక వర్గానికి చెందిన వారిని పార్టీలో చేర్చటానికి పరుగులు తీస్తున్నారు. సోమవారం పట్టణానికి చెందిన అగ్రహారం ప్రాజెక్టు వీధికి చెందిన యువకులు గతంలో వైకాపాకు మద్దతుగా ఉండగా సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ప్రకటించారు. వారికి మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా సత్రవాడప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, శ్రీకాళహస్తి ప్రశాంతంగా ఉండాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి మంత్రిగా, శాసనసభ్యుడుగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేసిన అంశాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బొజ్జల సుధీర్‌రెడ్డిని గెలిపించి పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావటానికి సహకరించాలని ప్రవీణ్ పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన వారిలో సాయికుమార్, కుమార్, మునికుమార్, షబ్బీర్, వేంకటేష్, తిరుమల, ప్రేమ్, వినయ్, తెట్టు మునిరాజ, బాలాజి, ఆర్ముగం, ముని నాగరాజు, గంగయ్య, ఉన్నారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన సత్రవాడ ప్రవీణ్, రాంబాబునాయుడు, మిన్నల్‌రవి, ఆర్ముగం, హరి, గుణ, ఖాదర్, బాలాజి, గణేస్ రాయల్, మణికంఠరెడ్డి, జయ, మల్లేశ్వరమ్మ, చంద్రమ్మ కార్యకర్తలు ఉన్నారు.

## విద్యాశాఖాధికారిచే పలు పాఠశాలల తనిఖీలు

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 6 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలోని పలు పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి శేఖర్ సోమవారం ఆకస్మిక తనిఖీలు చేసారు. మండలంలోని పాపానాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వికృతమాలలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల గుడిమల్లం పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పాపానాయుడుపేట జిల్లా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. 8వ తరగతి విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలను అందించారు. పాఠశాలలో అమలు జరుగుతున్న మనబడి నాడునేడు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను వర్క్ బుక్‌లను మధ్యాహ్న భజనం అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొని విద్యాశాఖాదికారి అడిగిన రికార్డులను అందించారు.

## పదోతరగతి పరీక్షా కేంద్రాల పరిశీలన

శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త



పదోతరగతి పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని వసతులు ఉండాలని విద్యాశాఖాధికారి ఆర్.భువనే శ్వరి అన్నారు. ఏప్రిల్ 3 నుంచి ప్రారంభమయ్యే పదోతరగతి పరీక్షలకు సంబందించి పట్టణంలో 11 పరీక్షా కేంద్రాలును ఏర్పాటు చేశారు. వీటిని ఆమె శనివారం పరిశించారు. అన్నివసతులను సమకూర్చాలని ఆమె ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయా?లేవా అని పరిశీలించారు. విద్యార్థులను పదోతరగతి పరీక్షలకు సన్నదం చేయాలని అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఈఏడాది మొత్తం 2185 మంది విద్యార్థులు పరీక్షకు రాసేందుకు ఉన్నారని తెలిపారు. పరిశీలనలో ఎంఈవో కార్యాలయ సిబ్బంది ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల జన్మదిన వేడుకలు

పుత్తూరురూరల్, మార్చి 6 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు చిరంజీవిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు సోమవారం పుత్తూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నగరి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐసీసీ మెంబరు భానుమూర్తి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌బాబు, డీసీసీ సెక్రటరీ దేశయ్య, పురుషోత్తంరెడ్డి, లోహితరాజు, సుధాకర్, దేశప్ప, కార్తీక్, తిలక్, శివ, దివాకర్, గుణ, వెంకటేష్, ఆది శివ, శిఖామణి, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా నిలిచిన పుణ్యమూర్తి

రేణిగుంట, మార్చి 6 ప్రభాతవార్త:

రేణిగుంట మండలం ఆర్ మల్లవరం ఎస్టీ కాలనీ వాసులకు రేణిగుంట పోలీస్‌స్టేషన్ వద్ద ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి, సంఘం సభ్యులు, సీపీఎం పార్టీ నేతలు ఆదివారం రాత్రి బాసటగా నిలిచారు. మల్లవరం అగ్రకులాలకు చెందిన కొంత మంది చేసిన దాడికి గురయ్యామని ఎస్టీ కులానికి చెందిన ధరణి అనే మహిళ మరి కొంత మంది యానాదులు రేణిగుంట పోలీస్‌స్టేషన్ వద్ద ఆదివారం రాత్రి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు ఎంత నచ్చచెప్పిన ససేమిరా అంటూ భీష్మించారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని కోరారు. వీరికి ఆసరాగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి, సంఘం సభ్యులు కంజాక్షి కుమార్, చంద్రవేలు, ఈశ్వరయ్య, రవిచంద్ర తదితరులతో పాటు సీపీఎం నేత



ఓ.వి.రమణ, అనుబంధ సంస్థలైన కేవీపీఎస్ నాయకులు సెల్వరాజ్ అర్ధరాత్రి వరకు ఉన్నారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోలీసులు బాధితులకు రక్షణ కల్పించాలన్నారు.

## నేడు అమ్మాభగవాన్ జన్మదిన వేడుకలు



**లక్షలాది మంది భక్తులకు దర్శనం**

వరదయ్యపాళెం, మార్చి 6 ప్రభాతవార్త : నేడు ఏకం ఆశ్రమంలో అమ్మాభగవాన్ 74 జన్మదిన వేడుకలను భారీ ఎత్తున నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏకం ట్రస్టు ఉపాధ్యక్షుడు లోకేష్‌దాసాజి సోమవారం వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలోని బత్తల వల్లం పంచాయతీలో వెలసిన లోకా ఫౌండేషన్ ఏకం టెంపుల్ వద్ద అమ్మాభగవాన్ 74వ జన్మదిన సంబరాలకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు లోకేష్ దాసాజి వివరించారు. ఈ కార్యక్రమాలకు వచ్చే భక్తులకు సదుపాయాలు కల్పించుటకు ప్రత్యేక సేవకులను నియమించామన్నారు. భారీ ఎత్తున దేశ నలుమూలల నుంచి వచ్చే వీఐపిలకు సదుపాయాలతో పాటు బస భోజన సదుపాయాలతో పాటు అమ్మాభగవాన్‌ల దర్శనంతో పాటు కృష్ణాజీ, పితాజిలతో దర్శనంతో పాటు 'దీక్షలు' ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రతినిధి ఉమాపతి దాసాజి మాట్లాడుతూఈ దీక్షల్లో పాల్గొనే భక్తులకు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు, మహిళల పసుపు కుంకుమలుతో సుఖ సంతోషాలతో జీవిస్తారని వివరించారు. మంగళవారం సాయంత్రం నుంచి ఏకం ఆలయంలో అమ్మాభగవాన్ దర్శనం ఉంటుందని అంతేకాక దీక్షలతో పాటు ధ్యాన్యంపై అవగాహన కల్పిస్తారని వివరించారు.

## ప్రణాళికాబద్ధంగా శ్రీచెంగాళమ్మ బ్రహ్మోత్సవాలు

**- అమ్మణ్ణి సేవలో అందరూ భాగస్వాములు కావాలి**
**- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**



సూళ్లూరుపేట, మార్చి6 ప్రభాతవార్త:తెలుగు, తమిళ భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవి బ్రహ్మోత్సవాలను జూన్ 8వ తేదీ నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం శ్రీచెంగాళమ్మ దేవస్థానంలోని కల్యాణ మండపంలో సూళ్లూరుపేట పరిసర ప్రాంతంలోని గ్రామపెద్దలు, ప్రముఖులతో బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల నిర్వహణకు అమ్మణ్ణి అనుజ్ఞ లభించిందని, జూన్ 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో అమ్మణ్ణి భక్తులందరూ సేవలు అందించి విజయవంతం చేసేందుకు భాగస్వాములు కావాలని సంజీవయ్య కోరారు. ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిం చేందుకు దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు దువ్వూరు బాలచంద్రారెడ్డి సారధ్యంలోని పాలక మండలి కసరత్తు ప్రారంభించిందని తెలిపారు. వీరందరికీ మనందరం సమష్టిగా పనిచేసి తగిన సహకారం అందిస్తే బ్రహ్మోత్సవాలు కనీవినీ రీతిలో నిర్వహించడం పెద్ద కష్టం ఏమీ కాదన్నారు. గ్రామపెద్దలు, ప్రముఖులు ఇందుకు సంబంధించి తగిన సూచనలు, సలహాలు అందజేస్తే వాటిని పరిగణనలోకి తీసుకొని అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు నిర్వహణ చేపట్టేందుకు అందరూ సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాలైన సుళ్ల ఉత్సవం, మహిషాసురమర్దన, తెప్పోత్సవ కార్యక్రమాలకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తామని, ప్రభుతపరంగా సహాయ సహకారాలు తీసుకుం టామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు వురు బ్రహ్మోత్సవాలు నిర్వహణపై సూచనలు చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, ఎంపిపి అల్లూరు అనిల్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు బండి సునీత, ఎంఎం పద్మజ, కర్లపూడి సురేష్‌బాబు, ఒలేటి బాలసత్యనారాయణ, వంకా దినేష్, ఎన్.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బిల్లులకై పార్టీ నేతల ధర్నా.. రాస్తారోకో

**- శాంతిపురం మండల సచివాలయానికి తాళాలు**





శాంతిపురం, మార్చి 6 ప్రభాతవార్త : గతంలో గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన తమకు ఏళ్లు గడుస్తున్నా బిల్లులు మంజూరు కాకపోవడంతో అధికార వైకాపా నేతలే ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా శాంతిపురం మండల సచివాలయానికి తాళాలు వేశారు. ఈసం ఘటనకు సంబంధించి వివరాలిలా.. మంచినీటి బిల్లుల కోసం గతకొంతకాలంగా అధికార పార్టీ నేతలు అధికార పార్టీ పెద్దలను కలసినా ఫలితం లేకపోయింది. దీంతో సోమవారం శాంతిపురంలో నీటి సరఫరాదారులు సమావేశమయ్యారు. ఎంపిపి భర్త కోదండరెడ్డి మాట్లాడుతూ సమస్యను ఎమ్మెల్సీ, మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా అందుకు వారు అంగీకరించలేదు. తమబిల్లుల కోసం తాము ధర్నా చేస్తామని పేర్కొన్నారు. దీనిపై ఎంపిపి భర్త మాట్లాడుతూ మీ కోసం అవసరమైతే తన భార్య చేత ఎంపిపి పదవికి రాజీనామా చేయిస్తానని పేర్కొన్నారు. అయితే నీటి సరఫరాదారులు మీరు ఒక్కరు చేస్తే కాదు మాకు నాలుగుమండలాల ఎంపిపిలు రాజీనామాలు చేసి మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికల సందర్భంగా ప్రభుత్వానికి చెడ్డపేరు రాకూడదనే ఉద్దేశంతో నీటిని సరఫరా చేశామన్నారు. తమ ఇళ్లల్లోని మహిళల బంగారు నగలు తాకట్టు పెట్టి వడ్డీలు కడుతున్నామని తమకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. తామంతా వైకాపాకు చెందిన నాయకులేనని పేర్కొంటూ సమావేశం నుంచి బయటకు వచ్చికుప్పం-పలమనేరు జాతీయ రహదారిలో మండల సచివాలయం ఎదుట బైఠాయించారు. అంతకుముందు మండల సచివాలయం తలుపుకు, గేటుకు తాళాలు వేశారు. జాతీయ రహదారిలో ధర్నా చేపట్టిన నేతలను ఎస్పై మునస్వామి నచ్చజెప్పినా వారు అంగీకరించలేదు. చివరకు ఎమ్మెల్సీ భరత్ అక్కడకు చేరుకుని చర్చలకు పిలిచి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని నెలాఖరులోగా గతంలో రికార్డు అయిన 17కోట్లు నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం వైకాపా నేతలు మాట్లాడుతూ మిగతా ఏడాదిన్నరకు సంబంధించిన బిల్లులను సైతం ఎంబుక్ రికార్డు చేయించాలని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ భరత్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో చర్చించారు. అనంతరం నేతలు వెనుతిరిగారు. ధర్నాతో సుమారు గంటపాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన మంచినీటి సరఫరాదారులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా నెప్రోప్లేస్ డయాలిసిస్ సెంటర్



శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రిలో సుమారు 7 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డయాలిసిస్ కేంద్రం పేద ప్రజలకు వరంగామారింది. ఇక్కడ పేద ప్రజలకు వరంగా ఇక్కడ ఏర్పాటు చేసిన నెప్రోప్లేస్ డయాలిసిస్ సెంటర్ సేవలను పలువురు ప్రశంసించారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యసేవలందించుటకు 1999లో ఇక్కడ సుమారు 11 ఎకరాల స్థలంలో వంద పడకల ఏరియా ఆసుపత్రిని నిర్మించారు. ఇక్కడ ఏడు సంవత్సరాల క్రితం నెప్రోప్లస్ డయాల్సిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసి పేద ప్రజలకు జీవితాన్ని అందిస్తున్నారు. శ్రీకాళహస్తి చుట్టుపక్కలలో ఉన్న గ్రామాలకే కాకుండా పొరుగు నియోజకవర్గాలకు చెందిన వారికి కూడా సేవలందిస్తున్నారు. ఇక్కడ కిడ్నీ సంబంధించిన వ్యాధి ఇతర రక్త పరీక్షలు నిర్వహించి కిడ్నీ వ్యాధి ఉన్న వారికి తెల్లరేషన్‌కార్డు ఉంటే ఉచితంగా డయాలిసిస్ చేస్తున్నారు.

**ప్రభుత్వ సహకారం అద్వితీయం:**

శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఉన్న డయాల్సిస్ కేంద్రంలో పేద ప్రజల వైద్యసదుపాయానికి ప్రభుత్వం చొరవ అద్వితీయమని ప్రశంసిస్తున్నారు. తెల్లరేషన్ కార్డులున్న వారికి సేవలందిస్తున్న సెంటర్‌లో నెలకు 10వేల చొప్పున వాలంటీర్ ద్వారా తన నివాసంలో అందజేస్తూ రోజుకు 50మంది దయాల్సిస్ పేషంట్లకు సేవలందిస్తున్నారు. ఇక్కడ ప్రజలకు అందుబాటులో ప్రతి నిత్యం దయాల్సిస్ సెంటర్‌లోడాక్టర్ ఈశ్వరప్రసాద్‌నాయుడు, ఇంచార్జి రమణగారి అనిల్‌బాబు, మేనేజర్ పుదూరు గిరి నేతృత్వంలో కిడ్నీ వ్యాధి గ్రస్తులకు సేవలందిస్తున్నందుకు పలువురు ప్రశంసిస్తున్నారు.

## నేటి నుంచి ఎస్వీయూలో న్యాక్ కమిటీ పర్యటన : విసి



తిరుపతి (క్రీడ), మార్చి 6 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని ఒక చైర్మన్, ఏడు మంది సభ్యులతో కూడిన న్యాక్ పీర్ కమిటీ నేటి నుంచి మూడు రోజుల పాటు సందర్శించనుందని విసి తెలిపారు. సోమవారం విసి ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉపకులపతి రాజారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎస్వీయూ మూడు సార్లు న్యాక్ పరిశీలనకు వెళ్లి మంచి గ్రేడ్లు సాధించిందని గడిచిన 2017 సంవత్సరంలో ఏ ప్లస్ సాధించిందని ఐదేళ్ల తర్వాత మరలా నియమానుసారం రేపటి నుంచి న్యాక్ బృంద పరిశీలన జరుగుతుందన్నారు. బోధన పరిశోధన అవస్థాపన సౌకర్యాలు సామాజిక బాధ్యత ఉద్యోగ పరికల్పన, ఉత్తమ ఫలితాలు వంటి అంశాల్లో ఎస్వీయూ మంచి ర్యాంకులను సాధించిందని వాటి ప్రతిఫలాలు న్యాక్ ఉత్తమ గ్రేడ్ సాధించే దశగా విశ్వవిద్యాలయం అడుగులు వేస్తుందని వారు అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎస్వీయూలో 54 శాఖలు 88 కోర్సులు నడుస్తున్నాయని పర్స్ సెంటర్ సీమన్స్ ల్యాబ్ ప్రాచ్యపరిశోధన సంస్థ వంటివి మనకు గొప్ప శోధన కేంద్రాలని హెల్త్ సెంటర్ గెస్ట్ హౌస్ వంటి సౌకర్యాలు ఎస్వీయూ సొంతమని ఇవన్నీ న్యాక్ కమిటీ గుర్తిస్తుందని అన్నారు. ఎస్వీయూ న్యాక్ డైరెక్టర్ ఆచార్య శ్రీనివాసులు మాట్లాడుతూ ఏడు పాయింట్ల క్రైటీరియాతో 70 వేల పుటలతో ఎస్ఎస్ఆర్ 2022 సెప్టెంబర్‌లో పంపడం జరిగిందని తేదీలు న్యాక్ కేంద్రకార్యలయం ఇటీవల ఇవ్వడం జరిగిందని, నూతన విద్యా విధానం 2020ని రాష్ట్రంలో ఎస్వీయూ మొదట అమలు చేయడం న్యాక్ పరిశీలనకు కలసి వస్తుందని సోలార్ ఫవర్ స్మార్ట్ బోర్డ్ టీచింగ్ వంటి వీటిలో ఎస్వీయూ ఆధునికంగా వుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆచార్యులు దామోదర రెడ్డి, రత్నాకర్సుమ హరినాథ్, రామిరెడ్డి, పిసి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భక్తకన్నప్పకు విశేషపూజలు



శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరునికి తన కన్నులను సమర్పించి తన భక్తిని చాటుకున్న భక్తకన్నప్ప పరమేశ్వరుడిలో ఐక్యం అయిన పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తకన్నప్ప కొండపై వెలసిన స్వామివారికి ఆలయ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ మాట్లాడుతూ భక్తతత్పరుడు, అచంచల భక్తిపరుడు తిననడు అయిన భక్తకన్నప్పకు కైలసనాధుడు మోక్ష ప్రధాత శ్రీకాళహస్తీశ్వరుడు మోక్షాన్ని అనుగ్రహించి తనలో ఐక్యం చేసుకున్నట్లు పురాణ ఇతిహాసాల్లో పేర్కొన్నారన్నారు. సోమవారం ఫాల్గుణ పౌర్ణమి కావడంతో శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలో కైలాసగిరి కొండల్లోని భక్తకన్నప్ప ఆలయంలో విశేష అభిషేక పూజలను చేపట్టారు. సోమవారం సాయంత్రం ఆలయ అర్చకులు, వేదపండితులు ఆధ్వర్యంలో కలశస్థాపనపూజలు చేసి వివిధ రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి అలంకరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాధికారులు మరియు వేదపండితులు ఆంజనేయశర్మ అవధాని, ఆలయ అర్చకులు కన్నలిసురేష్‌శర్మ మరియు భక్తులు పాల్గొన్నారు.

## గల్లంతైన యువకుని ఆచూకి లభ్యం:

వరదయ్యపాళెం, మార్చి 6ప్రభాతవార్త : మండ లంలోని పాండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని వ్యవసాయ బావిలో గల్లం తైన యువకుని మృతదేహం ఆచూకి లభించింది. ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటగిరి నియోజకవర్గం బాలయ్యపల్లి మండలం కడగుంట గ్రామానికి చెందిన నాగరాజు (20) ఉద్యోగ రీత్యా చిన్నపాండూరు సమీపంలో నివాసముంటూ ఆదివారం సరదాగా స్నేహితులతో కలసి బావి వద్దకు వెళ్ళారు. అక్కడ ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ యువకుని ఆచూకి తెలియలేదు. సోమవారం స్థానికుల సహాయంతో పోలీసులు ట్రాక్టర్ ఇంజన్ల ద్వారా బావిలోని నీటిని తొలగించి యువకుని మృతదేహాన్ని తీసారు. ఎస్ఐ విచారణ చేపట్టారు. పోస్టు మార్టం నిమిత్తం సత్యవేడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## వీధి నాటక కళాకారుడు మోహన్ మృతి



వెదురుకుప్పం, మార్చి 6 ప్రభాతవార్త : వీధి నాటకలలో మేటి కళాకారుడు .... జనం మెచ్చి ప్రశంసలు అందుకుని భీమా ... దుర్యోధన వంటి పాత్రలలో ఒదిగిపోయి ... పౌరాణిక ప్రియులను, పారులను మెప్పించిన గొప్ప కళాకారుడు సోమవారం తుదిశ్వాస విడవడంతో పలువురు కళాభిమానులు, నాయకులు ఆయన పార్థివదేహంకు ఘనంగా నివాళి అర్పించారు. మండలంలోని పాతగుంట పంచాయితీ పరిధిలోని చెన్నుగారిపల్లెకు చెందిన మోహన్ నాయుడు చుట్టు ప్రక్కల మహాభారత ఉత్సవాల్లో వీధి నాటకాలు వేసి అభినయం, మాటల గారడీ, పాటలు, పద్యాలతో కీచకుడు, దుర్యోధనుడు, దుశాసనుడు, భీముడు, అర్జునుడు వంటి పలు మహాభారత పాత్రలలో జనంను మెప్పించి కళాకారుడు ఇకలేరని తెలిసి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు. నాటకాలు, వేయడంతో పాటు వీధి నాటకాలలో శిక్షణ ఇప్పించి ఎందరినో కళాకారులగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందన్నట్లు చెప్పారు. తెలుగు దేశం పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి మోహన్ మురళి, బాబు నాయుడు, బాబు, వరప్రసాద్ తదితరులు నివాళి అర్పించారు.

## ఫ్లూ కారణంగానే జ్వరాలు

**- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవిరాజు**



నగరి, మార్చి 6 ప్రభాతవార్త: ప్రస్తుతం వచ్చే జ్వరాలు ఫ్లూ కారణంగానే వస్తోందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఇమ్యునైజేషన్ అదికారి డా. రవిరాజు అన్నారు. సోమవారం నగరి ఏరాయా ఆస్పత్రికి విచ్చేసిన ఆయన పరిస్థితిపై ఆరా తీశారు. వైద్యులకు జ్వరాలపై తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరిపి పీల్చుకుంటుండగా దాదాపు అదే లక్షణాలతో ఉండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని, అయితే ఈ జ్వరాలకు భయపడాల్సిన పని లేదన్నారు. తాజా జ్వరాల్లో చాలా వరకు ఇన్‌ఫ్లూయంజా ఉపరకం హెచ్3ఎన్2 వైరస్ కారణమని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ గుర్తించిందన్నారు. సాధారణ జ్వరంతో పాటు నిరంతరం దగ్గు రావడం, కొందరిలో శ్వాసకోశ సమస్యలు ఉండడం ఈ వైరస్ ముఖ్య లక్షణాలన్నారు. విచక్షణారహితంగా యాంటీ బయాటిక్స్ వాడరాదన్నారు. సీజనల్ జ్వరం 3 రోజుల్లో తగ్గితే వైరస్ వల్ల వచ్చే జ్వరం 5 నుంచి 7 రోజుల్లోపు తగ్గుతుందన్నారు. దగ్గు మూడు వారాల వరకు కొనసాగుతుందన్నారు. చేతులు క్రమం తప్పకుండా సబ్బుతో కడ్డుకోవడం, లక్షణాలు ఉన్న వారు మాస్కులు ధరించడం, వీలైనంత ఎక్కువగా ద్రవ పదార్థాలు తీసుకోవడం చేయాలన్నారు. చేతులు కలపడాలు, ఆలింగనాలు చేయరాదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయరాదన్నారు. స్వీయ వైద్యం చేసుకోరాదని వైద్యులను సంప్రదించి మాత్రమే మందులు వాడాలన్నారు. జ్వరం తగ్గే వరకు ఇతరులకు దూరంగా ఉండాలన్నారు.

## సకల సదుపాయాలు

**-నేటి కుమారధార తీర్థము క్కోటికి ఏర్పాట్లు**



తిరుమల, మార్చి6 ప్రభాతవార్తప్రతినిధి: మాఘామాసం పౌర్ణమి సందర్భంగా మంగళవారం తిరుమలలో జరిగే కుమారధార తీర్థముక్కోటికి సకల ఏర్పాట్లు టిటిడి సిద్ధం చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృతంగా సదుపాయాలు కల్పిస్తోంది. తీర్థానికి వెళ్ళేభక్తులకు కుమారధార డ్యామ్ వద్ద అన్నప్రసాదం, తాగునీరు ఏర్పాట్లు చేపడుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులున్న యాత్రికులను అనుమ తించరు. భద్రతను పర్యవేక్షించేందుకు 300మంది విజిలెన్స్, అటవీశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బందికి విధులు కేటాయించారు. మధ్యాహ్నం 12గంటల తరువాత పాపవినాశనం నుంచి కుమారధారతీర్థప్రవేశం మూసి వేయబడుతుంది. వృద్ధులు కూడా ట్రెక్కింగ్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. భక్తులకు సౌకర్యాలు, భద్రతపై పోలీసు ,విజిలెన్స్ విభాగం సమావేశమైంది.

## మృత్యుంజయస్వామివారికి విశేషపూజలు



శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లు తున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## ముగిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



పుత్తూరురూరల్, మార్చి 6 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ధ్వజావరోహణంతో ముగిసింది. ఉదయం ఆలయంలోని ఉత్సవ మూల విగ్రహాలకు అలాగే ఆలయ ఆవరణలో ఉన్న పరివార దేవతలు కూడా అభిషేకాలు అలంకరణలు, అర్చనలు చేశారు. ఉభయ దాతగా పుత్తూరు పట్టణానికి చెందిన లేట్ సి.ఎం. మాణిక్యం మొదలియార్ వ్యవహరించారు. అలాగే కలిశాభిషేకం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం ఉభయదాతగా రాచపాళెం పుత్తూరు శల్య వైద్యులు ఎస్.ప్రకాష్‌రాజు, ఎస్.జుగిల్ కిషోర్‌లు వ్యవహరించారు. రాత్రి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భూత వాహనంపై స్వామివారిని అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతగా మిన్నల్ సెంగిని వడివేలు మొదలియార్, ఎస్.ఢిల్లీబాబు, కుమరన్ రేడియో సర్వీస్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త ఎం.సుందరం, ఆలయ అర్చకులు ఎస్.రవిచంద్రన్ గురుకుల్, శరవణన్ తదితరులు పాల్గొన్నారు.

## మాముళ్ల మత్తులో అధికారులు!

**- వనదుర్గాపురంలో భూమట్టమైన పరిగి అడవి - తమిళనాడుకు జోరుగా గ్రావెల్ అక్రమ రవాణా**

పాలసముద్రం, మార్చి 6 ప్రభాతవార్త: పాలసముద్రం మండల అధికారులు మాముళ్ళ మత్తులో ఊగుతున్నారు. ఇసుక, గ్రావెల్, జల్లీ తదితరాలు మన రాష్ట్రం నుండి అనునిత్యం తమిళనాడు రాష్ట్రంకు అక్రమంగా రవాణా అవుతున్నా కీలక శాఖల అధికారులు అక్రమార్కుల నుండి మామూళ్ళు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంకు చెంది అక్రమార్కులు మండల అధికారుల వీక్‌నెస్‌ను అడ్డుపెట్టుకొని భారీగా అక్రమాలకు తెరలేపారు. అధికారులకు నెలకు లక్షల రూపాయలు అక్రమార్కుల నుండి అయాచితంగా వస్తుండటంతో అక్రమ రవాణా కార్యక్రమాలను ఎవరు పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీకి సమీపంలోని పరిగి అడవి రెండేళ్ళ క్రితం వరకు పచ్చగా కళకళలాడేది. తమిళనాడు రాష్ట్రంకు చెందిన ఒకరిద్దరు అక్రమార్కుల కన్ను పరిగి అడవిపై పడటంతో క్రమేపి అడవి తన స్వరూపంను కొల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తమిళనాడు రాష్ట్రం తిరువళ్ళూరు జిల్లా పళ్ళిపట్టు తాలుకా అత్తిమంజేరిపేట గ్రామంకు చెందిన ఓ వ్యక్తికి పాలసముద్రం మండలం వనదుర్గాపురం పరిగి అడవిపై కన్ను పడింది. కొద్దిపాటి వర్షం పడితే పచ్చదనంతో కళకళలాడే విధంగా వుంటే పరిగి అడవిని ఆ వ్యక్తి ప్రస్తుతం నేలమట్టం చేశాడు. 2017 సంవత్సరంలో అప్పటి రెవెన్యూ, పోలీసు అధికారులను సంప్రదించిన ఆ వ్యక్తి అడవికి ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా నామమాత్రంగా మట్టి తీసుకెళ్తానని ఒప్పించాడు. అప్పుడు ప్రారంభమైన ఈ కార్యక్రమం అధికారులు బదిలీపై వెళ్తుండటంతో ఆ వ్యక్తి పరిగి అడివిపై పూర్తి పట్టు సాధించాడు. పరిగి అడవిలో విస్తృతంగా లభ్యమయ్యే ఎర్రమట్టికి తమిళనాడులో మంచి డిమాండ్ వుండటంతో ఇక్కడి నుండి ట్రిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మట్టి సరఫరా ప్రారంభించారు. మొదట ఇక్కడి నుండి గ్రావెల్‌ను మాత్రమే తరలిస్తున్న ఆ కాంట్రాక్టర్ క్రమేపి జల్లీ యూనిట్‌ను ప్రారంభించి ఇక్కడి నుండి జల్లీ అక్రమ రవాణాకు శ్రీకారం చుట్టాడు. మండలంలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన ఒకరిద్దరు రెవెన్యూ, పోలీసు అధికారులు తమ విధులను సమర్థవంతంగా వినియోగించిన సమయంలో కొద్దిగా వెనక్కి తగ్గుతున్న ఈ కాంట్రాక్టర్ మళ్ళీ ఆ అధికారులు బదిలీ అయితే పరిగి అడవిపై తన పంజా విసిరుతున్నాడు. ఈ వ్యక్తి ఇప్పటికే పరిగి అడవిని దోపిడి చేసి ఇప్పటికే కోట్ల రూపాయలు ఆర్జించాడు. అడ్డు వచ్చిన అధికారుల చేతులు తడిపి తన అక్రమ కార్యక్రమాలను ఇక్కడి నుండి అనునిత్యం కొనసాగించేలా చేసుకొన్నాడు. ఈ విషయంపై ఇప్పటికైనా అధికారులు స్పందించి నేలమట్టమైన పరిగి అడివిని సంరక్షించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. ముఖ్యంగా రెవెన్యూ, పోలీసు, భూగర్భ గనుల శాఖ అధికారులు ఈ విషయంపై దృష్టి సారిస్తే ప్రస్తుతం వున్న పరిగి అడివిని కాపాడుకోవడానికి అవకాశం వుంది.

## కాణిపాక ఆలయ పునర్నిర్మాణదాత రాక



శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరుని సేవలకు సోమవారం కాణిపాకం ఆలయ పునర్నిర్మాణ దాత రామకృష్ణప్రసాద్ కుటుంబసభ్యులతో కలసి దర్శనానికి వచ్చారు. వారికి ఆలయ చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులచే ఆశీర్వచనాలు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

**అమ్మవారికి ముత్యాల ఆభరణాలు:**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న రామకృష్ణప్రసాద్‌ను ఆలయధ ర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కోరిన మేరకు ఇక్కడ వెలసిన దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ముత్యాలు పొదిగిన చీర, కిరీటం, ముత్యాల దండ, హస్తాలు, వడ్డాణం తయారు చేసి త్వరలోనే తయారు చేయించి అమ్మవారికి స మర్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుంది : ఎస్పీ




తిరుపతి క్రైం, మార్చి 6, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని సోమవారం నుంచి వారం రోజుల పాటు మహిళకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి తెలిపారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, తిరుపతి పోలీస్ పరేడ్ మైదానంలో పోలీసు కుటుంబ సభ్యులకు, మహిళా పోలీస్ సిబ్బందికి, వివిధ రకాల క్యాన్సర్ వ్యాధిపై అవగాహనతో పాటు, దంత వైద్యంపై కూడా ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పి. పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని , ప్రత్యేకంగా వారం రోజుల పాటు మహిళలకు వివిధ చట్టాలపై అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని తెలిపారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వహించగలరని అన్నారు. చట్టాలపై అవగాహన కలగడంతో పాటు ఆయా అంశాల్లో నైపుణ్యం సాధిస్తే, ఉద్యోగ నిర్వహణ సమర్థవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటికి దీపం ఇల్లాలు అనే నానుడి ప్రకారం, సాధారణంగా చాలా మంది ఆడవాళ్లు తమ ఆరోగ్యం గురించి ఆలోచించ కుండా తన భర్త, పిల్లలే ప్రపంచంగా భావిస్తూ తమ ఆరోగ్య సమస్యలను కుటుంబ సభ్యులకు తెలియకుండా దాచి పెడుతూ మౌనంగా ఉండిపోతారు. అలా ఉండిపోవడం వలన చిన్న చిన్న ఆరోగ్య సమస్య కాస్త పెద్దదిగా రూపాంతరం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అటువంటి సందర్భంగా ఆరోగ్య సమస్యలు కుటుంబాన్ని మానసికంగా ఆర్థికంగా దెబ్బతీసే అవకాశం ఏర్పడుతుందన్నారు. అలా జరగకుండా నివారించడానికి వారం రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించి అన్ని రకాల వైద్య పరీక్షలకు చేయించి అవసరమైన వైద్యాన్ని కూడా అందించి మన పోలీస్ శాఖ సిబ్బంది, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలన్నదే ఈ మెడికల్ క్యాంపుల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ అవకాశాన్ని పోలీస్ శాఖ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవడం తనకు చాలా సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి సతీమణి పి. సాయి ప్రసన్న, అడ్మిన్ సతీమణి పుష్పకీర్తి, అడిషనల్ ఎస్పిలు క్రైం విమలకుమారి, అడ్మిన్ వెంకటరావు, ఎల్ఓ కులశేఖర్, ఎఆర్ లక్ష్మీనారాయణ రెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ కవిత, ఎస్‌బిడిఎస్‌పి సురేంద్ర రెడ్డి, జిల్లాలోని డిఎస్‌పిలు, సిఐలు, ఆర్‌ఐలు పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.